సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 04, జనవరి 2024 పేజీలు - 8

# హోమం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం లో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంట లకు స్వామివారికి ఆరగింపు రాత్రి 9 గంటల 45 నిమిష ములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 16,47,443.

### రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలీస్, రెవెన్యూ ఎక్సైజ్, రవాణా, వాణిజ్య పన్నుల శాఖ,

# ఇన్కమ్టాక్స్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



నల్లగొండ జిల్లా బ్యూరో

బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో చాంబర్లో పోలీస్, రెవెన్యూ ఎక్సైజ్, రవాణా, వాణిజ్య పన్నుల శాఖ, ఇన్ కమ్ టాక్స్ శాఖల అధికారులతో కలిసి జిల్లా ఇంటలిజెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడానికి పక్కా ప్రణాళికతో పని చేయాలన్నారు. అందుకోసం జిల్లాలోని పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో అని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. గత ఎన్నికల సందర్భంగా ఎక్కువగా నగదు, ఇతరత్రా పట్టు బడిన మునుగోడు, ఆంధ్ర రాష్ట్రంతో సరిహద్దు ఉన్న మిర్యాలగూడ లను ఎక్పెండిచర్ సెన్సిటివ్గా మిగతా 3లో

# ప్రజల నుండి అనూహ్య స్పందన..

### జిల్లాలో ముమ్మరంగా సాగుతున్న ప్రజాపాలన కార్యక్రమం....

### ప్రజా పాలన కార్యక్రమంలో 1,72,000 దరఖాస్తులు...

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు





నేరేడుచర్ల రూరల్ మేజర్న్యూస్ః ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని జిల్లాలో ఇప్పటి వరకు నిర్వహించిన నాలుగు రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో సుమారుగా 1,72,000 వేల దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని జిల్లా క లెక్టర్ వెంకట్రావు తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 11వ వార్డు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ సభ జరుగు ప్రాంతాలలో దరఖాస్తులు అందజేయలేని వారు మరుసటి రోజు అందజేయవచ్చని అలాగే రేషన్ కార్డు లేని వారుకూడా తమ దరఖాస్తులను అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. నమోదు చేస్తున్న పేర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలెవరు ఆందోళన చెందనవసరం లేదని ప్రతి ఒక్కరికి దరఖాస్తు అందజేయడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, 11 వవార్డు కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాష్, కౌన్సిలర్ చిన వెంకట్రెడ్డి, నాగయ్య, తహసిల్దార్ సైదులు, వార్డు ఆఫీసర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ట్యాంకులు కట్టారు నీటిని మరిచారు

### - వేముల వీరేశం - గత పాలకుల నిర్లక్ష్యమే నియోజకవర్గం అభివృద్ధికి కుంటు

### - అధికారుల పనితీరు ప్రజల మెప్పు పొందే లా ఉండాలి

### - రాబోయే రోజులు సమిష్టి కృషితో నియోజకవర్గ అభివృద్ధి



చిట్యాల, మేజర్న్యూస్ : గ్రామాలలో మిషన్ భగీర థుల ట్యాంకుల నిర్మాణం కానీ వాటిలో నీళ్లు మాత్రం శూన్యం ఇది గత పాలకుల పరిపాలనకు నిదర్శనం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నాడు ఎంపీపీ కులం సునీత వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ సమావేశం లో పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మాట్లాడుతూ పలు సమస్యలు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల నియోజకవర్గంలోని ఏ గ్రామంలో కూడా అభివృద్ధి జరగలేదన్నారు. పేరుకు శిలాఫలకాలతో అభివృద్ధి చూపించి బిల్లులు తీసుకున్నారు తప్ప చేసింది ఏమీ లేదన్నారు. అభివృద్ధి అంటే సిస్టం బ్రేక్ చేయడం కాదని సిస్టంని ఎస్టాబ్లిష్మెంట్ చేయడమని అన్నారు. మిషన్ భగీరథ, విద్యుత్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి అధికారుల పని తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు పనితీరు ప్రజల మెప్పు పొందే విధంగా ఉండాలని కానీ ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ఉంధి అన్నారు. జిల్లాకే ఒక రోల్ మోడల్గా అధికారుల పనితీరు పర్యవేక్షణ సంక్షేమ పథకాల అమలు నిర్వహించే విధంగా ఉండాలన్నారు. మిషన్ భగీరథ పనుల్లో భాగంగా ట్యాంకులు కట్టారు కానీ నల్లాలు వేయకుండా నీళ్లు రాకుండా సిసి రోడ్లను ధ్వంసం చేసి ప్రజలను ఇబ్బందికి గురి చేయడం పట్ల అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నిధులు తీసుకురావడానికి నేను సిద్ధంగా ఉన్నానని ఏ విధంగా అభివృద్ధి చేయాలి మిగతా 3లో



# నల్లగొండ కలెక్టర్గా దాసరి హరిచందన

నల్లగొండ జిల్లా బ్యూరో

నల్లగొండ కలెక్టర్గా దాసరి హరిచందన ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఇక్కడ ఉన్న కలెక్టర్ ఆర్వీ కర్ణన్ను ఆరోగ్య శాఖ డైరెక్టర్గా బదిలీ చేసింది. ప్రస్తుతం ఇక్కడ ఇంచార్జి కలెక్టర్ గా హేమంత్ కేశవ్ పాటిల్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల జిల్లా ఎస్పీగా చందనదీప్తి బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. జిల్లాలో ఇద్దరు ఉన్నతాధికారులు మహిళలు కావడం విశేషం.

# పెన్షనర్స్ దినోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, మేజర్న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో దినేష్ గార్డెన్స్లో బుధవారం పెన్షనర్స్ దినోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ని బీర్ల ఐలయ్య సన్మానించారు. అనంతరం బీర్ల ఐలయ్యకి శుభాకాంక్షలు తెలుపుతూ పెన్షనర్స్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చితికింది మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు దామోదర్ ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి ఆర్గనైజింగ్ కార్యదర్శి తోట మల్లయ్య పాల్గొన్నారు.



సూర్య



# ది లీడర్ అవార్డు అందుకున్న దాదావలి





కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి హైదరాబాద్‌లో వేడుకలు నిర్వహించారు. పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ 17వ వార్డు ఇన్‌చార్జి దాదావలి ది లీడర్ పురస్కారాన్ని అందుకున్నారు. నిర్వాహకులు ది లీడర్ పురస్కారంతో దాదావలిని ఘనంగా సన్మానించారు. బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర నాయకులు యుగంధర్, నగేష్ సింగ్, వీరప్ప తదితర నాయకుల చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని దాదావలి పేర్కొన్నాడు.

# ప్రాణాలు నిలబెట్టే జీవన్‌ధాన్

## కోదాడ వాసికి శస్త్రచికిత్స

## యశోద వైద్యుల ఘనత





కోదాడ, మేజర్‌న్యూస్ : అవయవాలు పనిచేయకుండా చెడిపోయిన రోగులకు జీవన్ ,దాన్ పథకం ప్రాణాలు నిలబెట్టే గొప్ప పథకం. కోదాడకు చెందిన షేక్ ఫయాజ్ (32) రెండు కిడ్నీలు చెడిపోయాయి. యశోద వైద్యుల సలహా మేరకు జీవన్‌ధాన్ ట్రస్ట్‌లో రిజిస్టర్ అయ్యాడు. జీవన్‌ధాన్ ట్రస్ట్ ద్వారా రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన యువకుడి కిడ్నీ అందుబాటులో ఉన్నట్లు సమాచారం తెలిసింది. యశోదకు చెందిన నెఫ్రాలజిస్ట్ డాక్టర్ శశికిరణ్ ఆధ్వర్యంలో కిడ్నీ మార్పిడి శస్త్రచి కిత్స విజయవంతమైంది. డాక్టర్ శశికిరణ్ మాట్లాడుతూ అవయవాలు చెడిపోయిన రోగులు తమ వివరాలను జీవన్‌ధాన్ ట్రస్ట్ ద్వారా రిజిస్టర్ కావాలని సూచించారు.

# టెలికాం అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్‌గా పోకల

గరిడేపల్లి, మేజర్‌న్యూస్‌ః కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో అత్యున్నతమైన టెలికాం అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్‌గా పోకల వెంకటేశ్వర్లు నియామకం హర్షనీయం.



తెలంగాణ మలిదశ పోరాట ఉద్యమంలో అత్యంత క్రియాశీలకమైన పాత్ర నిర్వహించి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే తనదైనటువంటి చెరగని ముద్ర వేసినటువంటి వ్యక్తికి దక్కిన అరుదైన గౌరవం. నాడు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడిగా, హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించి, నేడు భారతీయ జనతా పార్టీ పేట జిల్లా ఉపాధ్యక్షుడిగా, పెన్ పహాడ్ మండల ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారు. అతడి అంకితభావం, నిస్వార్థ రాజకీయ జీవితానికి గుర్తింపుగా నేడు ఈ పదవి నియామకం శుభపరిణామం. ఇందుకు సహకరించిన గురువర్యులు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు, తన వెన్నంటి సహకరించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రిస్టియన్ మహిళలకు చీరెల పంపిణీ



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : దోరకుంట చర్చిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు చౌడం హనుమంతరావు స్వంత ఖర్చులతో క్రిస్టియన్ మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు వరప్రసాద్ రెడ్డి, ఎర్నేని బాబు, కౌన్సిలర్ సామినేని ప్రమీల, రేవూరి వెంకటాచారి, సీతారాంరెడ్డి, ఉప సర్పంచ్ జబ్బార్, పత్తిపాక వెంకటేశ్వర్లు, గద్దె నరేందర్, వెంకటేశ్వర్లు, సురేష్, బ్రహ్మం, కరుణాకర్, సోందు పాల్గొన్నారు.

# జనవరి 9, 10 చౌటుప్పల్లో జరిగే సిపిఎం జిల్లాస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : సిపిఎం జిల్లాస్థాయి శిక్షణ తరగతులను జనవరి 9,10 చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో జయప్రదం చేయాలని కోరుతూ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బుధవారం కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ గారు మాట్లాడుతూ రాజకీయాలలో పెడదోరనులు అవకాశవాదం, కార్పొరేట్ మాయాజాలం కమ్మేస్తున్న ఈ తరుణంలో అభ్యుదయ ఆలోచనలు ప్రజా చైతన్యం బలపడాలని నిరంతర కార్యచరణ ద్వారా సిపిఎం జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులు నిర్వహిస్తున్నామని అన్నారు. పదేండ్ల బీజేపీ పాలనలో సగటు జీవి బ్రతుకు ఆగమైందని కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని ప్రభుత్వ రంగం ప్రశ్నార్థకంగా మారిందని, ధరల పెరుగుదల అదుపుతప్పిందని, కులమత రాజకీయాలు కుమ్ములాటలు జరుగుతున్నాయని అన్నారు. పాఠ్యాంశంలోని పూర్వ చరిత్ర పాటలు కనుమరుగవుతున్నవని, భారత రాజ్యాంగాన్ని కేంద్ర ప్రభుత్వం తూట్లుబడుస్తున్నారని అన్నారు. పాలకుల్లో నియంతృత్వ ఆలోచనలు బలపడితే ప్రజాగ్రహానికి గురిగక తప్పదని తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు రుజువు చేశాయని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా అనుకూల నిర్ణయాలతో ముందుకెళ్తే ప్రజలు స్వాగతిస్తారని, ప్రజల స్వయం సాధకులుగా ఎదిగే పథకాలు రావాలని విద్యా, వైద్య రంగాలు గ్రామీణ ప్రజలకు చేరువ కావాలని అన్నారు. ఈ జిల్లా స్థాయి శిక్షణ తరగతులలో జిల్లా వ్యాప్త సమస్యలు చర్చించి ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. ఈ కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి

పాషా, అవ్వరు రామేశ్వరి మున్సిపల్ మండల కార్యదర్శిలు బండారు నరసింహ, గంగాదేవి సైదులు మండల కార్యదర్శి వర్గ సభ్యులు తడక మోహన్, రాగిరి కిష్టయ్య, బొజ్జ బాలయ్య, చీరిక సంజీవరెడ్డి కౌన్సిలర్ గోపగొని లక్ష్మణ్ నాయకులు పల్లె మధు కృష్ణ,ఉష్కావుల రమేష్, అవ్వరు గోవర్ధన్,పొట్ట శ్రీనివాస్,బత్తుల దాసు,పల్లె శివకుమార్, బోదాసు వెంకటేష్, నెల్లికంటి నరసింహ, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

## ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ మేజర్‌న్యూస్ ః కీడలు సేహభావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. బుధవారం మైనంపల్లిలోని నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో శారీరక, దృఢత్వాన్ని పెంపొందిస్తుందని, యువత కీడలలో పాల్గొని, యువత క్రీడలలో పాల్గొని జిల్లా రాష్ట్ర స్థాయిలో మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ జాన్ యాదవ్, జాలే నరసింహారెడ్డి, వేణుధర్ రెడ్డి, దీప్లానాయక్, రాంసింగ్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుందాం



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఉపాధి హామీ చట్టాన్ని పేదలకు దూరం చేయడానికి జరుగుతున్న కుట్రలో భాగమే ఆధార్ ప్రాతిపదికన చెల్లింపు వ్యవస్థ తీసుకురావడం అని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యురాలు సరోజ ఒక ప్రకటనలో తెలిపారు. వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా ఏర్పాటుచేసిన ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభు త్వం నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. డిమాండ్ ప్రాతిపదికన గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పట్ల మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మూలంగా 10 కోట్ల మంది ఉపాధి హామీ పనులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆధార్ ప్రాతిపదిక చెల్లింపు వ్యవస్థ (ఏబిపిఎస్) డిసెంబర్ 31తో గడువు ముగిసింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా 25.25 కోట్ల మంది నమోదు కాగా కేవలం 14.35 కోట్ల మందికి మాత్రమే పనిచేసుకునే అర్హత కలిగి ఉన్నారని మిగతా వారు అర్హత కోల్పోయారని అన్నారు. జాబ్ కార్డు ఉన్న వారిని అర్హులు, అనర్హులు అని విభజించడంతోనే చట్టం ఉల్లంఘించడం అవుతుందని అన్నారు. ఆన్‌లైన్ నమోదు వ్యవస్థ తీసుకురావడంతో అనేక గ్రామాలలో ఇంటర్నెట్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో పని ప్రదేశాలలో హాజరు నమోదు పొందలేదు. ఆన్లైన్ హాజరు లేకపోవడంతో వేతనాలు పొందే పరిస్థితి లేకుండా పోయిందని వాపోయారు. ముఖ్యంగా నిరుద్యోగం వల్ల తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న గ్రామీణ ప్రజానీకం ఉపాధి హామీ ఒక ఆశాకిరణంగా ఉన్నది. కానీ మోడీ ప్రభుత్వం చట్టపరమైన ఆన్లైన్ నమోదు పెట్టి అర్హత లేకుండా చేసి అక్రమంగా దాడి చేయడమేనని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యురాలు దండంపల్లి సరోజ ఒక ప్రకటనలో ఆరోపించారు.

# ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరణ




కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆరు గ్యారంటీల హామీ దరఖాస్తుల స్వీకరణలో భాగంగా నేడు కొండమల్లేపల్లి పట్టణంలో నేడు దరఖాస్తుల స్వీకరణ నిర్వహిస్తున్నట్లు ప్రతి ఒక్కరు గమనించి అర్హులైన వారు ప్రతి ఒక్కరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో బాలరాజు రెడ్డితో పాటు, పంచాయతీ సెక్రెటరీ వీరబాబు ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అభయహస్తం పేరుతో నిర్వహిస్తున్న ప్రజా పాలన దరఖాస్తులు చేసుకోవడానికి ప్రతి ఒక్కరికి కూడా దరఖాస్తులు ఇప్పటికే ప్రతి ఇంటికి వెళ్లి పంచామని అందరి వారు కూడా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద దరఖాస్తు ఫామ్ ను ఉచితంగానే తీసుకొని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు నింప లేని వారు కూడా గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చి ఈ సమాచారం అందిస్తే దరఖాస్తు నింపుకొని తీసుకుంటారని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కౌంటర్లలో చూపించిన విధంగా వారి కౌంటర్ వద్దని దరఖాస్తు ఫారాలు అందించాలని పంచాయతీ సెక్రెటరీ వీరబాబు కోరినారు.

# గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్ష



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో 2024ఌ 2025 సంవత్సరానికై ఐదవ తరగతిలో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష కలదని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ వైబి శ్యామలత ఒక ప్రకటనలో తెలిపినారు. ఈ ప్రవేశ పరీక్షకు 2023- 2024 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. ఆన్లైన్ దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ 06 జనవరి 2024 సాయంత్రం 5 గంటల వరకు గలదని తెలిపినారు. అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరినారు.

# ఇన్‌కమ్‌టాక్స్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించాలని అన్ని శాఖల అధికారులు చర్చించి ఎన్నికల కమిషన్ కు ప్రతి పాదనలు పంపించాలని చెక్ పోస్టుల ఏర్పాటు చేసి గట్టి నిఘా ఉంచాలని, అక్రమ మద్యం నియంత్రణ అనేక అంశాలపై చర్చించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు తగు చర్యల తీసుకోవాలని ఆయన తెలిపారు. అదే విధంగా సరిహద్దు జిల్లా పాలన అధికారులతో కూడా సమన్వయం చేసుకోవాలని అధికారులను కోరారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కొరకు అవసరమైన అన్ని చర్యలను చపట్టాలని అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్, ఆర్డివోలు, పోలీస్, ఎక్సైజ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ట్యాంకులు కట్టారు నీటిని మరిచారు

(మొదటిపేజీ తరువాయి)

ఎలా చేస్తే బాగుంటుంది సమస్యలు వాటి పరిష్కారానికి సూచనలు వంటివి నా దృష్టికి తీసుకొస్తే ఖచ్చితంగా పరిష్కరించి అభివృద్ధి చేసుకుందామన్నారు. చిట్యాల నేరడ డబుల్ లైన్ రోడ్డు నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి అధికారులు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసుకొని పెండింగ్లో ఉన్న పనులు సమస్యలనీ నా దృష్టికి తీసుకొస్తే ఖచ్చితంగా పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం బాధ్యత రాహిత్యంగా పొరపాట్లు చేయడం వల్ల ఎన్నో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వ అధికారులు స్వేచ్ఛగా పనిచేసుకునే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని ప్రజలకి ప్రభుత్వానికి వారధిగా అధికారులు పనిచేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేకి ఎంపీపీ, సర్పంచులు ఎంపీటీసీలు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్, మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపీడీవో లాజర్, ఎమ్మార్వో దశరథ, జడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి, వైస్ ఎంపీపీ మరల అలివేలు రామిరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కో ఆప్షన్ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమాన స్థితిలో వృద్ధురాలు మృతి



నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్ః నేరేడుచర్ల మండలం తెలగరామయ్యగూడెంలో సోమగాని లీలమ్మ(80) అనే వృద్ధురాలు ఉదయం తన ఇంటిలో అనుమానా స్పదంగా మృతి చెందినట్లు నేరేడుచర్ల ఎస్ఐ పి. పరమేష్ తెలిపారు. ఈ ఘటన పై ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు చెప్పారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# సెంటిమెంట్‌తో రాజకీయం చేస్తున్న బీజేపీ

## ఎన్నికల వేళ తెరపైకి రామమందిరం

## మోదీని గద్దె దించడమే ఇండియా కూటమి లక్ష్యం

## – సిపిఎం జిల్లా సమావేశంలో జూలకంటి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సెంటిమెంట్ పేరుతో బిజెపి రాజకీయం చేసి లబ్ది పొందాలని చూస్తుందని, పార్లమెంటు ఎన్నికల వేళ అయోధ్యలోని రామమందిరాన్ని తెరపైకి తీసుకొచ్చారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కోమరయ్య భవనంలో సిపిఎం పార్టీ జిల్లా విస్తృత సాయి సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి మూడోసారి అధికారంలోకి రావాలని బిజెపి కుట్ర చేస్తుందని ఆరోపించారు. అందులో భాగంగానే అయోధ్యలోని రామ మందిరాన్ని ముందుకు తెచ్చి దేశవ్యాప్తంగా క్యాంపియన్ చేస్తూ ప్రజలను సెంటిమెంట్తో మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ఖూని అవుతుందని అతని స్వంత ఎజెండా అమలవుతుందని చెప్పారు. ఒకే దేశం, ఒకే మతం, ఒకే బాష, ఒకే ఆహారం లాంటి విధానాలను ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న బిజెపిని గద్దె దించేందుకు ఇండియా కూటమి ఏర్పడిందని, ఇప్పటికే ఈ కూటమి అనేక సమావేశాలు జరిపి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే విషయంపై చర్చలు జరిపినట్టు తెలిపారు. ఇండియా కూటమిలో ఉన్న అన్ని పార్టీలు సమన్వయంతో ముందుకెళ్తున్నాయని బిజెపిని ఓడించడమే లక్ష్యంగా ఇండియా కూటమి పనిచేస్తుందని చెప్పారు. దేశంలో ఆర్ఎస్ఎస్ విధానాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నదని, మోడీకి ఓటు వేస్తేనే గ్యాస్ పెట్రోల్ పై సబ్సిడీ ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సంక్షేమాన్ని రాజకీయంగా వాడుకుని లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రజల మధ్య ఐక్యత లేకుండా మత విద్వేషాలు బిజెపి ప్రభుత్వం రెచ్చగొడుతుందని విమర్శించారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ బడా బాబులకు అప్పజెప్పి లూటీ చేస్తున్నారని విమర్శించారు. మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి



తీసుకెళ్లి చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కెసిఆర్ అహంకారం వలనే బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిందని, గతంలో ఇచ్చిన హామీలు కూడా అమలు చేయకపోవడంతో ప్రజలు కేసీఆర్ ను ఓడించి కాంగ్రెస్ కు పట్టం కట్టారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. ప్రజలు ఎదుర్కొన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ నిర్ణయాన్ని కట్టుబడి ఉండి కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత కార్యక్రమాల సమీక్షించి రాబోయే కాలంలో పార్టీ నిర్వర్తించే కర్తవ్యాలను వివరించారు. జిల్లా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. సాగర్ అయకట్టుకు, ఏఎంఆర్పి కెనాల్ కు నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుబంధు పథకం నిధులను వెంటనే రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. గత ప్రభుత్వం లాగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించకుండా ఉండాలని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు సర్వేలు చేసి వినతి పత్రాలు ఇవ్వాలని, ప్రజా పాలనలో భాగంగా గ్రామాలకు వస్తున్న అధికారులకు అన్ని పథకాలపై లబ్ధిదారులతో దరఖాస్తులు పెట్టించాలని పార్టీ శ్రేణులను కోరారు. ఇటీవల కాలంలో మరణించిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు కొయ్య లింగారెడ్డి గారికి సిపిఎం సమావేశం సంతాపం ప్రకటించింది. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు, రోడ్డు ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపింది. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారి ఐలయ్య, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, ప్రభావతి,మహమ్మద్ హాశం, సిహెచ్ లక్ష్మి నారాయణ, కూన్ రెడ్డి నాగిరెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ద్వంద్వ నీతి

హాలియా, మేజర్‌న్యూస్ ః కేంద్రంలో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాల రాజకీయ విన్యాసాలు ఆందోళనకరం. ప్రజా పరిపాలనను గాలికొదిలేసి, కార్పొరేట్లకు మద్దతునివ్వడం, వారి అడుగులకు మడుగులొత్తుతూ రూపొందించిన చట్టాలను యిష్టారాజ్యంగా రద్దుచేస్తూ రాజకీయకక్రకు శ్రీకారం చుట్టారు. ప్రజల భావోద్వేగాలతో ఆటలాడుతూ ప్రమాదకర చర్యలకు వూనుకుం టున్న వైనానికి, ప్రస్తుతం దేశంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలే ప్రత్యక్ష సాక్ష్యం. మతం పేర సామాన్య ప్రజల మధ్య విభేదాలు సృాఎష్టించి, విభజించి పాలించే బ్రిటిష్ రూల్‌ను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది. తెలుగు రాష్ట్రాల పాలకపార్టీలు ఈ ప్రమాదాన్ని గుర్తించకపోవడం చాలా బాధాకరం. ముఖ్యంగా టీఆర్ఎస్ విషయానికొస్తే, ఎన్నికల ముందు ఒకలా, తర్వాత మరోలా వ్యవహరిస్తున్నది. దేశానికి ప్రమాదకర శక్తులు బీజేపీ, కాంగ్రెస్‌లేనని చెప్పిన టీఆర్ఎస్ స్వరంలో మార్పు స్పష్టంగా వినిపిస్తున్నది. కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాష్ట్రాల హక్కులు, అధికారాలను సైతం తనకు దఖలు పరుచుకునే ప్రయత్నంలో అనేక చట్టాలను ఏకపక్షంగా రద్దుచేసింది.

ప్రత్యేక ప్యాకేజీ కోరుతున్న తెలంగాణతోపాటు ప్రత్యేక హోదా ఆశిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పార్లమెంటులో కాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తున్న 370 ఆర్టికల్‌ను ఎత్తేయడానికి మోడీ సర్కారుకు తోడ్పడ్డాయి. తద్వారా తాము కూర్చున్న కొమ్మను తాము నరుక్కోవడమే అయ్యింది. ఇలా అనేక ప్రజా వ్యతిరేక బిల్లులు, రాష్ట్రాల హక్కులను హరించే చర్యలకు బీజేపీ ప్రభుత్వానికి పార్లమెంటులో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు రెండూ మద్దతునిచ్చాయి. ప్రధానంగా సమాచార హక్కు చట్టం కోరలు పీకేసీ, తాము ఆడిందే ఆటా పాడిందే పాటగా ప్రభుత్వాన్ని నడపాలని భావించారు మోడీ, షా ద్వయం. టీఆర్ఎస్, వైసీపీల మద్దతును కూడగట్టుకుని ప్రజావంచకంగా వ్యవహరించారు. ఆ బిల్లు సవరణతో ఆర్టీఐ కమిషనర్ల వ్యవహారాలకు సంబంధించిన అధికారాన్ని రాష్ట్రాలు కోల్పోయాయి. కమిషనర్ల జీతభత్యాలను నిర్ణయించడంతోపాటు, ఆ పోస్టుల పదవీకాలాన్ని ఎప్పుడంటే అప్పుడు కుదించే అధికారం, కమిషనర్లను యిష్టారాజ్యంగా తొలగించే, మార్చే అధికారాన్నీ కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుంది. రాజ్యసభలో సమాచార బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని కోరిన టీఆర్ఎస్, ఆ తర్వాత లోక్‌సభలో మాటమార్చి యూటర్న్ తీసుకుని బీజేపీకి ఓటేసింది. అంటకాగింది. తలొంచింది. ప్రశ్నించడం మానేసింది. ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మయిన హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌ను రద్దు చేయడం ద్వారా టీఆర్ఎస్ నియంతృాఎత్వ పోకడలను తనంతట తాను బయటపెట్టుకుంది. దీనిపై ప్రజాఉద్యమాలు వెల్లువెత్తి ధర్నాచౌక్ తిరిగి తనగొంతును వినిపిస్తున్నది. తాజాగా టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు రాష్ట్ర రాజధానిలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ "ప్రశ్నించే హక్కు.. ప్రాథమిక లక్షణం" అని వ్యాఖ్యానించారు. మరో అడుగు ముందుకేసి "నాతో ఉంటే దేశభక్తుడు.. లేకుంటే దేశద్రోహి ముద్ర" అనే రీతిలో బీజేపీ నేతృాఎత్వంలోని ఎన్డీయే సర్కారు వ్యవహరిస్తున్నదని కూడా విమర్శించారు.

సూర్య



# ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరణ




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం చైర్పర్సన్ ఎన్న బోయిన ఆంజనేయులు అధ్యక్షతన, స్థానిక గౌరవ వార్డు సభ్యులు పంగరెక్క స్వామి ఆధ్వర్యంలో 8వ వార్డులో వార్డు సభ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలందరు దరఖాస్తుల సమర్పించుకోవాల్సిందిగా ఇట్టి విషయంలో ఏవేని సందేహాలు ఉన్న యెడల వార్డులలో ఏర్పాటు చేయబడిన ప్రత్యేక కౌంటర్లలోని వార్డు అధికారులను అడిగి తెలుసుకోగలరని అట్టి కౌంటర్లలో మీ యొక్క అర్జీలను సమర్పించ వలసిందిగా సూచించారు. ఇట్టి కార్యక్రమంలో గౌరవ కో-ఆప్షన్ సభ్యులు సబితా గోపాల్, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని 12వ వార్డు,




పలు గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. అభయ హస్తం గ్యారెంటీ దరఖాస్తులను ప్రజల వద్దనుండి సేకరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి యాదగిరిగుట్ట పట్టణం అభివృద్ధి చేస్తామని తెలిపారు. అట్టడు గువారిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మున్సిపల్ చైర్మన్ సుధ హేమేందర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బబ్బురి మౌనికశ్రీధర్, రాజు, అధికారులు స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

***గుండాల :*** 5వ రోజు ప్రజాపాలన లో భాగంగా ఆరు గ్యారెంటీల అమలుకు




లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని బుధవారం వస్తాకొండూర్ లో నోడల్ ఆఫీసర్ గార్లపాటి శ్రీనివాసులు ప్రారంభించారు. ఆరు గ్యారెంటీల పథకాలకు అర్హులైన ప్రజలు నేరుగా ఏర్పాటు చేసిన కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరు ఒక్క దరఖాస్తుతో అని రకాల పథకాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది అన్నారు. సూచించిన తేదీలలో ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి పిట్టల హేమలత, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ హరితదేవి, ఉప సర్పంచ్ లక్ష్యయ్య, ప్రజాపాలన టీం మెంబర్స్, దామోదర్(ఎఇపిఆర్) నరేష్ (ఎఆర్ఐ), శశిధర్ నాయక్(ఎఈ కరెంట్),పిఎసిఎస్ చైర్మన్ లింగాల భిక్షం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముగల శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసచారి, కౌంటర్ ఇంచార్జిగా భాస్కర్, స్వామి ఐసిడిఎస్ సూపర్వైజర్ యాకు పాషా బేగం, మరియు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

***చౌటుప్పల్ :*** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు అర్హులైన




వారు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కోరారు. బుధవారం చౌటుప్పల పట్టణ మున్సిపల్ కేంద్రంలోని 12, 13 వార్డులో ప్రజా పాలన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారథ్యంలో అభయ హస్తం ఆరు గ్యారంటీల పథకాలు ప్రజలందరీకి చెందుతాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన 48 గంటల్లోనే తెలంగాణ ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులైన వారందరికీ రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వైద్య సాయం వంటి గ్యారంటీలను అమలుచేసి చరిత్ర సృష్టించిందన్నారు. అదే సంకల్పంతో మిగిలిన గ్యారెంటీలను కూడా నెరవేర్చేందుకు ప్రజా పాలన కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జగన్నాథం రావు, ఫారెస్ట్ ఆఫీసర్ పద్మజారాణి, మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, ఎస్సై ధనుంజయ, స్థానిక కౌన్సిలర్లు తాడూరి పరమేష్, సుల్తాన్ రాజ్, నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, తొర్పునూరి నరసింహ గౌడ్, తొర్పునూరి రవి గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం



చేసుకోవాలని చౌటుప్పల్ మండలం వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య అన్నారు. బుధవారం చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామంలో అభయ హస్తం 6 గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని చౌటుప్పల్ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత ఆరోగ్యశ్రీ, 10 లక్షల బీమా పథకాలను అమలు చేసిందన్నారు. మేనిఫెస్టోలోని 6 గ్యారంటీల పథకానికి అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు ఫారానికి సంబంధిత జిరాక్స్ పత్రాలను జత చేసి అధికారులకు అంద జేసి లబ్ధి పొందాలని సూచించారు. అనంతరం ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

***నూతనకల్ :*** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంతోనే ప్రజా సంక్షేమ పథకాలు అమలవుతాయని సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, ఎంపీడీవో ఇందిర లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే నిరు పేదవాడికి సైతం పథకాలు అందుతాయని, ప్రతి ఒక్క అర్హత గల లబ్ధిదారుడుకి న్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు అతి త్వరలో నెరవేర్చడం ఖాయమని అన్నారు.ప్రతి ఒక్క లబ్ధిదారుడు దరఖాస్తు ఫారం ను పూర్తి చేసి జిరాక్స్ ప్రతులను జతపరచి అధికారులకు అందజేసి రసీదును పొందవలెనని సూచించారు.కాగా మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో గ్రామసభ నిర్వహించగా తహసిల్దార్ శ్రీనివాసరావు, సర్పంచ్ కనకటి సునీత




వెంకన్న లు మాట్లాడుతూ లబ్ధిదారులందరూ సరియైన ధ్రుపత్రాలను అందజేసి పథకాలకు అర్హులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేష్,ఎంపీటీసీ గాదుదుల రజిత లింగరాజు,నోడల్ అధికారులు హరికృష్ణ, సుధాకర్ రెడ్డి,డిటి శ్రీధర్ నాయక్,ఏపీవో శ్రీరాములు, ఏపీఎం కరుణాకర్, పంచాయితీ కార్యదర్శులు సత్యవతి, శ్రీనాథ్, శ్రీనివాస్, నాయకులు రామచంద్రయ్య, సుధాకర్,రవి,మహేష్,రాము లు,డాక్టర్ కృష్ణయ్య, జనార్ధన్, పదుల అశోక్ యాదవ్, ఆయా శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

***చివ్వెంల :*** ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఇచ్చేందుకు వచ్చే ప్రజలకు





ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జడ్పీసిఈవో గుర్రం సురేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉండ్రుగొండ, వల్లభాపురం, రోళ్ళబండ తండ, యంజి నగర్ తండ, గ్రామాలలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని జడ్పీ సీఈఓ, పరిశీలించారు. దరఖాస్తులు ఇచ్చేందుకు వచ్చిన ప్రజలను ప్రజాపాలన కార్యక్రమం పట్ల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులు నింపేందుకు అవసరమైతే హెల్ప్‌డెస్క్ సహాయం తీసుకోవాలని దరఖాస్తుదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల ఆరవ తారీఖు వరకు సమయం ఉన్నందున తొందరపడి సమాచారం పూర్తిగా లేకుండా దరఖాస్తులు సమర్పించాలని ప్రజలకు సూచించారు. ప్రజల నుంచి స్వీకరించిన పలు దరఖాస్తులనను అధికారుల దగ్గర నుండి తీసుకొని పరిశీలించారు. దరఖాస్తు దారులతో స్నేహపూర్వకంగా, మర్యాదతో, గౌరవంతో వ్యవహరించాలని వారి అనుమానాలకు తావు లేకుండా సమాధానాలు ఇస్తూ దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు ఇరిగేషన డిపార్ట్మెంట్ శ్రీనివాసరావు, డిఎండబ్ల్యూఓ జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో లక్ష్మి, ఎంపీఓ గోపి, సర్పంచ్ లు పల్లెటి శైలజ నాగయ్య, జీడిమెట్ల నాగలక్ష్మి లక్ష్మయ్య, బుజ్జి కాశిం, కమల్నాద్ సింగ్, మండల వ్యవసాయ అధికారి ఆశాకుమారి, వెటర్నరీ డాక్టర్ సంతోష్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ, కరెంట్ ఏఈ మల్లయ్య, ఏఈఓ పవన్, కాంగ్రెస్ పార్టీ, కంప్యూటర్ ఆపరేటర్ మల్లేష్, వివిధ శాఖల అధికారులు, హెల్త్ సిబ్బంది, గ్రామ పంచాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

***చింతపల్లి :*** చింతపల్లి మండల వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వ ఏర్పాటు చేసిన ప్రజా



పాలన దరఖాస్తులు బుధవారము వివిధ గ్రామాలలో ఏర్పాటు చేశారు. గోడకండ్ల గ్రామంలో 6 కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రజలకు గోడకండ్ల గ్రామపంచాయతీ లో ఏర్పాటు చేయడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఎమ్మార్వో స్థానిక నాయకులు కలగజేసుకొని మిగతా కౌంటర్లు ఏర్పాటు చేశారు. దీనితో ప్రజలకు కొద్దిసేపు ఉపశమనం కలిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శంషుద్దీన్, సర్పంచ్ కొందూరు శ్రీదేవి, ఎంపీపీ కొందూ రు భవాని పవన్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ తిరుపతి గౌడ్, వార్డు నెంబర్లు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు. ఎమ్మార్వో శంషుద్దీన్ మాట్లాడుతూ గోడకొండ్ల గ్రామంలో 1105 దరఖాస్తులు, పోలేపల్లి రాంనగర్ 479, హర్జినాపురం 219, ఉమంతలపెల్లి 504, దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆర్ఐ యాదయ్య, ఊరే లక్ష్మణ్, ఏ.గోపాల్ తదితరులు ఉన్నారు.

# ఇరుముడితో శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన గురు స్వామి తలారి మల్లేష్‌తో పాటు దాదాపు 50 మంది అయ్యప్ప మాలధరులు బుధవారం ఇరుముడి కట్టుకొని హరిహరపుత్రుడు అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరి వెళ్లారు. అంతకు ముందు స్వామి సన్నిధిలో ఉదయం గణపతి హోమం, అయ్యప్ప అభిషేకం,పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వామి తలారి మల్లేష్ మాట్లాడుతూ కార్తీక మాసంతో మొదలయ్యే అయ్యప్ప దీక్షలు 41 రోజులు పాటు నిష్టంగా ఉండి భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పూజలు నిర్వహిస్తామని,అయ్యప్ప దయవల్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు.అనంతరం స్వాములు శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గౌటి గణేష్,చెరుకు ధ నంజయ్య, మహేష్, మెరుగు లక్ష్మీనారాయణ,నోముల శ్రీరాములు,కుంభం రమేష్, చింతల మహిపాల్ రెడ్డి, కంటే మహేష్,బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీపీకి సర్వసభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానం



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండల సర్వసభ్య సమావేశంలో షేక్ మునిస భేగం కొత్త సంవత్సరం పురస్కరించుకొని మండలంలోని ఉత్తమ ఎంపీపీగా తను ఎంతో అభివృద్ధి పథంలో కొనసాగడంపై దంపతులకు సర్వ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఆధ్వర్యంలో వాహనాల వేలం

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో వివిధ నేరాలలో పట్టుకున్న 20 ద్విచక్ర వాహనాలని ఆబ్కారి జిల్లా సూపరిండెంట్ అనిత ఆధ్వర్యంలో బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. వేలంలో 15 ద్విచక్ర వాహనాలను విక్రయించగా 7,81,934 రూపాయల ఆదాయం ప్రభుత్వానికి వచ్చినట్లు సూపరిండెంట్ అనిత తెలిపినారు. ఈ వేలం పాటలో జిల్లా స్క్వాడ్ ఎస్ఐ పవన్ కుమార్, తుంగతుర్తి ఆబ్కారి సిఐ బాలు నాయక్, ఆబ్కారి ఎస్ఐ మూర్తి, పలువురు ఆబ్కారి సిబ్బంది పాల్గొన్నారు.



# నీర్నేములలో ప్రజాపాలన



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని నీర్నేముల గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ సభ్యురాలు పున్న లక్ష్మి జగన్మోహన్ హాజరై, గ్రామ సర్పంచ్ ముత్యాల సుజాత రవి, వైస్ఎంపిపి నాగటి ఉపేందర్‌లతో కలిసి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేసేందుకు సన్నాహకమైందని గెలిచిన వారం రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదవారి ఆరోగ్యానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య భీమా పథకాన్ని ప్రారంభించి నేడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టిందని, జడ్పీటిసి పున్న లక్ష్మి జగన్మోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గాదె జలందర్ రెడ్డి, ఎంపిఓ అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎదుగాని ఉపేందర్, ఉప సర్పంచ్ చల్ల అనిత సత్యప్రకాశ్, వార్డు సభ్యులు చలమల్ల గోవర్ధన్, నోముల ప్రవీణ్, సుర్వి సతీష్, చిప్పలపల్లి సత్తయ్య, మండల అధికారులు పాల్గొన్నారు.

# నీల యాదయ్య చిత్రపటానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో ఇటివల గుండె పోటుతో మృతి చెందిన, టిడిపి మండల అధ్యక్షులు నీల యాదయ్య దశదిన కర్మ కార్యక్రమం, బుధవారం లక్ష్మాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్య, రాష్ట్ర రైతు సంఘం నాయకులు తాళ్ళపల్లి సత్తిరెడ్డి, మండలం ప్రదానకార్యదర్శి పోశబోయిన నర్సింహ్మా, భువనగిరి పార్లమెంటు మైనారిటీ నాయకులు,ఎంఎ ఫజల్ కర్రె మల్లేష్, ఎడ్ల రాంచంద్రారెడ్డి విచ్చేసి, నీల యాదయ్య చిత్ర పాటనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి హెచ్‌సిఎల్ పైప్‌లైన్ ఘట్కేసర్ వారి సహాయం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : ప్రముఖ సంస్థ అయిన హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పైప్ లైన్ ఘట్క్ సార్ వారు రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి రెండు యూనిట్స్ ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ సిఎల్ ఆఫీసర్ నాగ అయ్యప్ప, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ బి.వీరన్న, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి వీరన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హెచ్ సిఎల్ ఏదో ఒక రూపంలో సహాయం చేయడాని గుర్తించి, ఆయన అభినందించారు.



# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## టిఎస్‌యుటిఎఫ్




రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో టిఎస్‌యుటిఎఫ్ నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ ఆవిష్కరించారు. సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా, ఆమె చిత్ర పాటనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కంచి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారం చేపట్టిన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ, గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మునిపంపుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, రామన్నపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,సంఘం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్, జనపాల చిన్న నరసింహ, మట్టా రెడ్డి, కట్ట కృష్ణ, రాములు, ఉయ్యాల భిక్షం, శ్రీనివాస్,గీత, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య,సుదర్శన్ రెడ్డి,సైదిరెడ్డి,నజీబ్, చైతన్య,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

## గురుకుల పాఠశాల సన్మాన సభలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రభుత్వవిప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు,పలు కార్యక్రమాలు అందరిని అలరించారు.వారి కళను గుర్తించి వారికి క్యాష్ బహుమతి అందజేసారు.అదే విధంగా పాఠశాలలో మౌలిక అవసరాలు కావాలని కోరగా ఫౌండేషన్ సహాయంతో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజ పురోభివృద్ధి

● సంపూర్ణ అక్షరాస్యత రాష్ట్రంగా తెలంగాణ ఎదగాలి ● సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమంలో కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిద్యతోనే సమాజ పురోభి వృద్ధి సాధిస్తుందని అందుకోసం సమాజంలోని ప్రతి ఒక్కరు అక్షరాస్యులుగా ఎదగాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆకాంక్షించారు. పూలే యువజన సంఘం ఓ.బి.సి పిఏఫ్ ఆధ్వర్యంలో సహారాస్టేట్స్‌లో ఏర్పాటు చేసిన సావిత్రి భాయి పూలే జయంతి కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం, గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల, కోశాధికారి ఆవంచ మురళి, చామకూర రాజు, శ్రీధర్, స్వామి, అశోక్, ఉపేంద్రయాదవ్, కె.వి.గౌడ్, వెంకట్‌రెడ్డి పాల్గొని పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళుఅర్పించారు. భారత దేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే స్ఫూర్తిని నేటి యువత అందిపుచ్చుకొని సంపూర్ణ అక్షరాస్యత సాధించే విధంగా సమాజాన్ని తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా జగన్నాదం ఆకాంక్షించారు. జాతి నేతల స్ఫూర్తితో మంచిసమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## కెపిహెచ్‌బి కాలనీలో ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతల పంపిణీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్రం ట్రస్ట్ ఆదేశానుసారం కేపిహెచ్ బి కాలనీ శ్రీ వెంకటేశ్వర బస్తి ఆధ్వర్యంలో బుధవారం 3వ ఫేస్ ఎల్ఐసి ఫ్లాట్స్ ఒకటో నెంబర్ దగ్గర నుంచి 46 నెంబర్ వరకు ప్రతి ఇంటికి వెళ్ళి అక్షితలను పంపిణీ చేశారు. అయోధ్యలో భగవాన్ శ్రీ రాముడి భవ్య మందిర నిర్మాణానికి సమస్త సమాజం నుండి సాత్విక భావనతో విరాళాల సేకరణలో భాగంగా 2021న నిధుల నీకరణలో భాగంగా కులమతాలకు అతీతంగా విరాళాల సేకరన చేశారు. దాన్లో భాగంగా కెపిహెచ్బి కాలనీలో హిందూ సోదరుడు కొల్లా శంకర్ , ముస్లిం సోదరుడు షేక్ సత్తార్ క్రిస్టియన్ సోదరులు వినోద్ కుమార్ హెన్రీ నుంచి నిధులు సేకరణ చేశారు. ట్రస్ట్ ఆదేశానుసారం అక్షితల వితరణ సందర్భంగా ముందుగా హిందూ , ముస్లిం ,క్రిస్టియన్ ,సోదరులకు అక్షతలు ఇచ్చి వారిని శాలువాతో సన్మానించి అక్షితల వితరణ కార్యక్రమమును ప్రారంభించారు.ప్రజలు ఎంతో ఆనందంతో అక్షితలను తీసుకుంటూ ఇంతటి మహాభాగ్యాన్ని అందించిన ట్రస్టు సభ్యులకు మా యొక్క ధన్యవాదాలు తెలియజేశారు, మాకు ఇంటికి తీసుకొచ్చి ఇవ్వటం మహాద్భుతం అని అన్నారు, మాకు అందజేసినటువంటి ప్రజలు చాలా సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలేని కేంద్రం గుర్తించాలి

### రాయ బండి పార్టీ కార్యాలయంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :భారతదేశ మొట్టమొదటి మహిళా పంతులమ్మగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ప్రకటించాలని వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగ చారి, పార్టీ సలహాదారులు కామేష్ రావు లు డిమాండ్ చేశారు. బుధవారం సావిత్రిబాయి వూలే 193వ జయంతి వేడుకలను కొత్తపేటలోని వర్కర్స్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె చిత్రపటానికి వూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాండురంగచారి మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా సంఘసంస్కరణి,దేశవు మొదటి ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి వూలే సంఘంలో నిలిచారని అన్నారు. పీడిత , దళిత వర్గాల విద్యాభివృాఎద్ధికి చేసిన కృాఎషినీ కొనియాడారు యుక్త వయసులోనే సమాజ శ్రేయస్సు ను దృాఎష్టిలో పెట్టుకొని అణగారిన వర్గాల బాలికలకు పాఠశాలలు పెట్టి, ఎన్ని ఆటంకాలు సృాఎష్టించిన వాటిన అధిగమించి గొప్ప మాతృాఎమూర్తి అని కొనియాడా రు. మూడ విశ్వాసాలు ఆచరించనంత కాలం ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాదని గుర్తించి, క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలుచుకునే సావిత్రిబాయి వూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధృాఎవతారగా వెలుగుతూనే ఉంటుందన్నారు.కామేశ్వర రావు మాట్లాడుతూ నిరక్షరాస్యను రూవుమాపి సంవూర్ణ అక్షరాస్యతను సాధించాలనే లక్ష్యంతో దేశంలో ప్రశ్నించే తత్వం రావాలంటే విద్యనే ప్రధానమైన ఆయుధమని ఆమె గుర్తించారన్నారు.

నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందించాలనే దృాఎక్పథంతో సావిత్రిబాయి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి విద్యా బోధనకు అంకితం చేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు.సాంఘిక దురాచారాల నిర్మూల కోసం బెదరకుండా ఆమె శౌర్యాన్ని ప్రదర్శించే వారనీ గుర్తు చేశారు. ప్రజలందరూ ఆమె ఆశయాలను కొనసాగించిన ప్పుడే ఆమెకు మనమిచ్చే నిజమైన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలోఎస్వి. రాములు,కొప్పు యాదయ్య, మోత్కూరు మల్లాచారి,మట్టొజు స్వామి, అన్నదాన భాస్కర్,వెంకట్రెడ్డి,అనురాధ, కళ,అశ్విని,శ్రీలత, కీర్తి,కృాఎష్ణమాచారి,తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఆఫీసర్స్ కాలనీ కమిటి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటి బుధవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్‌ను శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాలనీలోనెలకొన సమస్యలను కార్పోరేటర్‌కు వివరించి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. స్పందించిన కార్పోరేటర్ కాలనీ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు బాలాజీ, ఉపాధ్యక్షులు వెంకటేష్, పవిత్ర, ప్రధాన కార్యదర్శి మహేష్‌గుప్తా, జాయింట్ సెక్రటరీ యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్మోహన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ రాముని జీవితమే మానవాళికి ఆదర్శం

● శ్రీ రాముని మందిరమే స్వాభిమాన సంకేతం
● నేడు వనస్థలిలో శ్రీ రామ స్పర్శ అక్షింతల పంపిణీ
● హిందూత్వ వాది తడకమళ్ల రవికుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎన్నో సంవత్సరాల పోరాటం లక్షల మంది బలిదానం తర్వాత జనవరి 22 న అయోధ్య నగరంలో రామమందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా అయోధ్య దేవాలయం నుంచి స్పర్శ అక్షంతలు మనందరికి చేరవేయడం జరుగుతుందని అదృష్టంగా భావించి అక్షింతల పంపిణీ కార్యక్రమంలో కాలనీల వాసులు పాల్గొనాలని హిందుత్వ వాది, ఆర్య వైశ్య సంఘం నాయకులు తడకమళ్ల రవికుమార్ తెలిపారు. శ్రీ రామ స్పర్శ అక్షింతకు గురువారం ఉదయం 9 గంటలకు వనస్థలిపురంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి గడపగడపకు వెళ్లి స్వామి వారి అక్షింతల అందజేత కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ పవిత్రమైన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గని ఆ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని రవికుమార్ తెలిపారు.



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ని ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు ఆధ్వర్యంలో కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు బుధవారం ఆయనను కలిసి పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ పోటీలకు ఎంపికైన రితికకు సన్మానం




హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఖేలో ఇండియాలో భాగంగా హిమాచల్ ప్రదేశ్ లో జరగనున్న జాతీయ స్థాయి మహిళల హాకీ నేషనల్ ఛాంపియన్షిప్ కు కెప్టెన్ గా వ్యవహరిస్తున్న రితిక పాండేను అరోరా కాలేజీ యాజమాన్యం ఘనంగా సన్మానిం చింది. కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రదోష్ చంద్ర పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ఆమెను సన్మానించారు. తమ కాలేజీలో విద్యను అభ్యసిస్తూ జాతీయ స్థాయి పోటీలకు సారథ్యం వహించడం తమకెంతో గర్వకారణంగా ఉందని కాలేజీ అధ్యాపకులు దీపిక విజయశ్రీయులు అన్నారు.

## 2023 ఉత్తమ సేవా పతకం అందుకున్న ఇన్‌స్పెక్టర్ మధును అభినందించిన జాయింట్ సీపీ సత్యనారాయణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే పోలీసు సేవా పథకం 2023ను సిటీ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సత్యనారాయణ చేతుల మీదుగా అందుకున్న ఇన్స్పెక్టర్ మధు. ఈ పథకాలను ఏటా తమ సర్వీసులో ఉత్తమ ప్రతిభను కనబరిచిన పోలీస్ ఉద్యోగులకు పోలీస్ శాఖ అందించనున్నది. రిజర్వ్ ఇన్స్పెక్టర్ కన్నం మధుకు సేవా పథకం బహుకరించిన జాయింట్ సీపీ ఈ సందర్భంగా అభినందించారు.

# సావిత్రిభాయి పూలే 193వ జయంతి



యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్ ః చదువుల తల్లి సావిత్రిభాయి పూలే 193వ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి పూలే జయంతి పురస్కరించుకుని ఆమె ఫోటోకి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్ర్యమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ మహిళ హక్కులే మానవ హక్కులని నినదించి సనాతన, ఛాదస, మత, సాంఘీక, మూఢ దురాచారాల నిర్మూలకై ఉద్యమించిన సామాజిక వైతాళికురాలు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, రచయితగా, సంఘ సంస్కర్తగా సమాజ అభ్యున్నతి కోసం-సమ సమాజ స్థాపన కోసం ఆమె చేసిన పోరాటం చారిత్రాత్మకం, అగ్రహారాల్లో బంధీగా ఉన్న అక్షరాన్ని మన ధరికి చేర్చి బడుగుల బ్రతుకుల్లో వెలుగుల కోసం నడిపిన పోరాటాన్ని, చేసిన త్యాగాన్ని, అందించిన కృషిని స్మరిస్తూ, సావిత్రి భాయి పూలే ఆశయ స్వప్నాల్ని నెరవేరుస్తాం. భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబసాహెబ్ అంబేద్కర్ ప్రాథమిక హక్కుగా పొందుపరిచిన విద్యను అందరికి అందేలా కృషి చేస్తాం సావిత్రిభాయి పూలే జన్మదినం ఐన జనవరి 03ను ప్రభుత్వం 'జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం'గా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎంసి రాష్ట్ర కన్వీనర్ సిర్పంగా శివలింగం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, ఎంఇఎఫ్ నాయకులు ఇంజ మహేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ పట్టణ కన్వీనర్ గండమల్ల మనోజ్ మాదిగ, విద్యార్థిని విద్యార్థులు సంధ్య, యామిని, మంగ, సంతోషి, నర్మదా,నవనీత, మధు, నరేందర్, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి :** భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు ఆడపిల్ల చదువు



కోసం నిరంతరం పాటు పడిన మహిళ చైతన్యమూర్తి సామాజిక ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళి అర్పించారు. సందర్భం గా పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ ఆమె చేసిన సేవలను, ఆమె చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయు రాలిగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** ఐద్వా చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే, 193వ జయంతి వేడుకలు బుధవారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి మాట్లా డుతూ సావిత్రి బాయి పూలే, మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. మూఢనమ్మకాలపై రాజీలేని పోరాటం చేసిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే అన్నారు. ఆధునిక కాలంలో మహిళలు ముందుకు రావడానికి కారణం సావిత్రి బాయి పూలే, అని ఆమె చేసిన పోరాటం మహిళలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు జయమ్మ, శారద ,యాదమ్మ, రేష్మ ,హర్షియా ఫర్హాత్ తదితరులు పాల్గొన్నారు.



**యాదగిరిగుట్ట :** బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో జరిగిన




సావిత్రి బాయి పూలే 193వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు ముఖ్య అథితిగా హజరై ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం మొదటి మహిళ ఉపాద్యాయురాలు సావిత్రి బాయి పూలే అని ప్రతి మహిళ గుర్తుంచుకోవాలని కోరారు. ఈరోజు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందుకు పోతున్నారు అంటే అది సావిత్రి బాయి పూలే ఆనాడు చేసిన సహాసోపేతమైన పోరాటంతోనే సాధ్యమైందన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త అని ఉపాధ్యాయిని, రచయిత్రి, ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన దీరా వనిత అని ఆయన కొనియాడారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన అనేక బాలికల పాఠశాలను ప్రారంభించి కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తి అని అన్నారు. ఈరోజు అన్నివర్గాల మహిళలు సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడుపుతున్నారంటే సావిత్రి బాయి పూలే కృషి వల్లే అన్నారు. ప్రతి యేడు సావిత్రి బాయి పూలే జయంతి, వర్ధంతులు జరుపుకుంటూ ఆమె త్యాగనిరతిని.. వ్యక్తిత్వ వికాసాన్ని ప్రతి మహిళ అలవర్చుకోవాలని కోరారు. అనంతరం వివిధ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా శ్రీ శ్యామ్ సుందర్ రావు గారు శాలువా తో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు చంద మహేందర్ గుప్తా పిట్టల అశోక్ ఫ్లోర్ మాయదాశరథ జిల్లా సెక్రెటరీ రత్నపురం బలరాం జనగాం కవిత నరసింహ చారి ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు డి లక్ష్మీనారాయణ గౌడ్ , జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సుర్వి లావణ్య, వైజయంతి పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమా శంకర్రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడత భాస్కర్ ,ఎంగిలి లక్ష్మణ్ , మాధురి, మల్లికా, ఇండ్ల సత్యవతి,మహమూద్, బారాది, సంతోష్, కౌసల్య ,కళ్యాణి,ప్రమీల, కనకలక్ష్మి, పింకీ, పద్మ, శ్రీనేని, స్వర్ణలత, ఆనంద సన్మానం పొందిన టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

**నల్గొండ టౌన్ :** నల్గొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో



సావిత్రిబాయి 193వ జయంతి కార్యక్రమం నల్లగొండ టిడిపి పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే ఆమె భర్త మహాత్మ జ్యోతి రావు పూలే కాంస్య విగ్రహాలను నూతనంగా ఏర్పాటు చేసిన అసెంబ్లీ పార్లమెంట్‌లలో ఏర్పాటు చేసి వారి జయంతి వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించాలి. సావిత్రి భాయ్ పూలే జయంతి రోజున మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ అధికార ప్రతినిధి కూరెళ్ళ విజయ్ కుమార్, నల్లగొండ పట్టణ ప్రధాన కార్యదర్శి గోగుల నాగరాజు, తేలు రవిఅన్న, గంగాధర్ స్వరాజ్, క్రాంతి కంచనపల్లి, భూతం వెంకటయ్య, భూతం మంజుల, ఇటికాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

**కెవిపిఎస్ ఆధ్వర్యంలో**

సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక నల్లగొండ పట్టణంలోని దొడ్డికోమురయ్య భవన్ వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ మహిళలపట్ల వివక్షతలు రూపుమాపబడాలంటే విద్యయే పదునైనన ఆయుధమని భావించి ఈ దేశంలో మొట్టమొదటిసారిగా మహిళలకు విద్యను అందించడానికి శ్రీకారం చుట్టిన తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహిళల కోసం సుమారుగా 52 మహిళా పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను బోధిస్తున్న క్రమంలో ఆధిపత్య బ్రాహ్మణీయ శక్తులు అనేక రకాలుగా సావిత్రిబాయి పూలేని వేధించినప్పటికి



వాటన్నింటిని ప్రతిఘటించి మహిళలను చైతన్యవంతం చేయడంలో క్రియాశీలక భూమిక పోషించిందన్నారు. సావిత్రిబాయి పూలే అందించిన స్ఫూర్తితో భారత దేశంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు అన్నారు. అణగారిన వర్గాల మహిళలకు సంపూర్ణమైన హక్కులు దక్కాలంటే పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో సబ్ కోటా ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజన,గోండు లాంటి మారుమూల తండాలకు విద్యను అందించడానికి విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందన్నారు. సావిత్రిబాయి పూలే అందించిన స్ఫూర్తితో వివక్షతలు లేనటువంటి సమాజం కొరకు పోరాడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముగిరెడ్డి సుధాకర్ రెడ్డి దబికారు మల్లేష్ సయ్యద్ ఖాసిం ఐలయ్య బండా శ్రీశైలం ప్రభావతి ఎండి సలీం రమణారెడ్డి రెమిడీ పరశురాములు కోడి రెక్క మల్లన్న బొట్టు శివకుమార్ రవీందర్ అంజి మురళీధర్ వరలక్ష్మి కొండ అనురాధ కోడి రెక్క రాధిక వరుణ మంజుల భూతం అరుణ కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** మండల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల



ప్రధాన కార్యదర్శి జనపాల కిషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి రోజును జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమలో మండల ప్రధాన కార్యదర్శి జానపాల కిషన్,టీ యస్ యు టీ ఎఫ్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్, సోషల్ మీడియా కన్వీనర్ సిల్వర్ అనిల్ కుమార్, టియుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయ్యాల బిక్షమయ్య,గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, సుదర్శన్ రెడ్డి, విజయ, జారిన, చైతన్య, సైదులు మండల నాయకులు చిన్న నర్సింహా, కట్ట కృష్ణ, యం.డీ. నజీబ్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**కక్కిరేణీలో :** మండలంలోని కక్కిరేణి గ్రామంలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో సావిత్రి భాయి పూలే చిత్ర పాటనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కనకసేన, ఉపాధ్యాయులు, గోపాల్ రెడ్డి, గణేష్, యోగితా బాలీ,భార్గవి, సామాజిక కార్యకర్త, వేముల సైదులు, ఈదులకంటి శివకూమార్ తదితరులు పాల్గొన్నారు.

# మూఢత్వానికి పరాకాష్ట

నల్గొండ, మేజర్‌న్యూస్ ః భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, సుష్మస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ "మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, సుష్మలు మరణించారు' అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు "చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని" హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, సుష్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె "మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు" అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహారాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు.

# అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

## దాతలను సన్మానిస్తున్న గురుస్వాములు





కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో చౌరస్తాలో గల శ్రీ సీతా రామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప దేవాలయ సముదాయంలో గల అయ్యప్ప గర్భగుడిలో అయ్యప్ప స్వామికి అన్నదాన దంపతులు బూడిద కవిత శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదానం నిర్వహించిన దంపతులు బూడిద కవిత శ్రీనివాస్ యాదవ్ లను అయ్యప్ప మాలధారణ గురు స్వాములు చిట్టెడి ప్రభాకర్ రెడ్డి గురు స్వామితో పాటు పలువురు మాలధారణ స్వాములు వారిని శాలువాలతో సన్మానించి ప్రత్యేక ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చిట్టెడి ప్రభాకర్ రెడ్డి, భూతరాజు సత్తయ్య స్వామి, లక్ష్మయ్య స్వామి, గోపి స్వామి, చెన్నగోని గణేష్ స్వామి, జయశంకర్ స్వామి, శ్రీను స్వామి, మాల ధారలు స్వాములు పాల్గొన్నారు.

# దివిస్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం




చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం లో ఏపూరు,పేరేపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం దివిస్ లేబరేటరీ లిమిటెడ్ సహకారంతో విద్యార్థినీ విద్యార్థులకు డాక్టర్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులకు గ్రామ సర్పంచ్ పాలెం మాధవి మల్లేష్ ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం పెరే పెల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులను పంపిణీ చేయడం జరిగింది అలాగే స్కూల్ బ్యాగ్స్, పాదరక్షలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు దివిస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు సాయి కృష్ణ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ

రామన్నపేట, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆరు గ్యారెంటీలను తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తుండడంతో ఆకర్షితులై మండలంలోని భోగారం గ్రామానికి చెందిన, ఎంపీటీసీ



సభ్యురాలు గోగు పద్మ సత్తయ్య బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం గోగు పద్మ సత్యకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పేసి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి కలిసికట్టుగా పనిచేస్తూ రామన్నపేట అభివృద్ధికి దోహదపడాలని, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, దుబ్బాక ఎంపీటీసీ మాదూరి జ్యోతి రామచంద్రరావు, నాయకులు జెల్లా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన నాయకులు





హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణం నల్గొండ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడం వలన నివాసానికి వెళ్లి చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించిన లిమాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటి రెడ్డి, మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్, రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనా రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు భగవాన్ నాయక్, సుమతి పురుషోత్తం, సుందర్ రెడ్డి. సినియర్ నాయకులు యడవెల్లి మహేందర్ రెడ్డి, కె.వి.రామారావు, అల్లి పెద్ది రాజు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కౌన్సిలర్లు వర్ర వెంకట్ రెడ్డి, నల్లబోతు వెంకటయ్య, పట్టణం అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, కో -ఆప్షన్ మెంబర్ చాపల సైదులు, మార్కెట్ డైరెక్టర్ సురబి రాంబాబు, సర్పంచ్‌లు పోలె డేవిడ్, వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి ఆంజనేయులు, మైనారిటీ నాయకులు అబ్దుల్ హలీం, అంజాద్ ఖాన్, బండి రమేష్, రావుల పాటి యల్లయ్య, బుర్రి మొగిలయ్య, నల్ల బాలు, గడ్డం సోము, హుస్సేన్, రెడ్డిపల్లి జానకి రాములు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శబరికి బయలుదేరిన మాల్ అయ్యప్ప స్వాములు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వరనగర్‌కు చెందిన అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకొని శబరికి బయలుదేరారు. ఈ పూజా కార్యక్రమంలో గురు స్వాములు జగతయ్య, యాదయ్య, ప్రవీణ్ శర్మ, కొండలు స్వామి, పోల అశోక్, నాగయ్య, సంతు, మణిదీప్, దిలీప్, సంతోష్ తదితరులు ఉన్నారు.



## మండల సర్వసభ్య సమావేశంలో

# పలు సమస్యల పై సమీక్ష



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ అధ్యక్షతన జరుగగా గత మూడు నెలలుగా జరిగిన అభివృద్ధి కార్య్రమాలు అధికారులతో సమీక్షించారు. అనంతరం పలువురు సభ్యులు పలు సమస్యలపై పాకాల పరమేష్ బాల్తోరి సందీప్ ప్రస్తుత పరిస్థితుల్లో త్రాగు, సాగు నీటి అవసరాలకు సాగర్ ఎడమ కాలువ నీరును వదలాలని కోరారు. మూలగుండ్ల విజయ సీతారామరెడ్డి మా గ్రామంలో ఫీడర్ ఛానల్ సపరేటు లేకపోవడం వల్ల గ్రామంలో కరెంటు సమస్యలు ఏర్పడ్డప్పుడల్లా రైతులకు గంటు గంటలు వద్యుత్తు ఆపాల్సి వస్తుంది గ్రామ అవసరాలు రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సపరేట్ చేయాలని విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను కోరారు. ఎంపీపీ ఆర్ అండ్ బి అధికారులను కోరుతూ గరిడేపల్లి కల్మల చెరువు ప్రధాన రహదారి గానుగ బండ క్రాస్ రోడ్డు వద్ద ఎన్ఎస్పి కెనాల్ పై ఉన్న బ్రిడ్జను నిర్మించాలని ఆర్‌అండ్‌బి అధికారులు కోరారు. ఎంపీటీసీలు సర్పంచులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సిడబ్ల్యూసి హమాలీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

## నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ సీబీటీయూ



నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్ః నేరేడుచర్ల సిడబ్ల్యూసి హమాలీ కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం నాడు నేరేడుచర్ల పట్టణంలోఇన సెంట్రల్ వేర్ హౌసింగ్ (సిడబ్ల్యూసి) హమాలీ కార్మికులు ఎగుమతి దిగుమతి చేస్తున్న కానీ వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం అన్యాయం అన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ లైన గిడ్డంగులలో పని చేసి ప్రభుత్వానికి, వ్యాపారస్తులకు లాభాలు తెచ్చే హమాలీలకు పని దినాలు కుదించడం, సీజనల్ గా పని ఉండటం వల్ల హమాలీలు పస్తుల ఉందవలసిన పరిస్థితి దాపురించిందని నెమ్మాది ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు చెందిన హమాలీలకు సంక్షేమ బోర్డు నీ ఏర్పాటు చేయాలని అన్నారు. బోనస్, పండుగ అలవెన్సులు పెంచాలని నెమ్మాది డిమాండ్ చేశారు. రెండేళ్ల కొక్కసారి రాష్ట్ర స్థాయిలో జరిగే రేట్ల ఒప్పందం చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ధరలు పెంచాలని, ఇఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని కోరారు. అనంతరం 80 మంది సిడబ్ల్యూసి హమాలీ కార్మికులు సీఐటీయూలో చేరారు. ఈ సమావేశంలో సీఐటీయూ మాజీ నాయకులు పారేపల్లి శేఖర్ రావు, రామ్మూర్తి, కార్మిక నాయకుడు నగేష్, కొడిరెక్క శ్రీను, సాంబయ్య, ఇంజమూరి పాపాయ, నాగరాజు, దేవోజి తదితరులు పాల్గొన్నారు.